www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2    సంచిక -172    సోమవారం 2 సెప్టెంబర్ 2024    ఎడిటర్ : మారేపల్లి అశోక్    పేజీలు -6    వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545







# వరుణుడి ప్రతాపం



2లో.

## జలదిగ్బంధంలో తెలంగాణ...

◆ కుండపోత వర్షాలతో విధ్వంసం ◆ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ, మహబూబ్నగర్ జిల్లాల్లో తీవ్ర ప్రభావం ◆మహబూబాబాద్ జిల్లాలో కొట్టుకుపోయిన రైల్వే ట్రాక్ ◆తటాకాలను తలపించిన రహదారులు ◆తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో నిలిచిన రాకపోకలు ◆ఉప్పొంగిన జలాశయాలు ◆నేలకూలిన భారీ వృక్షాలు, పురాతన ఇళ్లు..వాహనాలు ధ్వంసం, దెబ్బతిన-పంటలు ◆177 రైళ్లు రద్దు.. మరో120 దారి మళ్లింపు.. ప్రయాణికుల నరకయాతన ◆సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి ◆హైదరాబాద్లోనూ ఎడతెగని వాన ◆హుస్సేన్సాగర్ గేట్లు ఎత్తివేత ◆భారీ వర్షాలతో జంట జలాశయాలకు వరద ప్రవాహం ◆ఖమ్మం జిల్లా కాకర్వాయి అత్యధికంగా 52 సెం.మీ వర్షపాతం ◆సహాయక చర్యలు ముమ్మరం, రంగంలోకి డిఆర్ఎఫ్, పోలీసులు



## సిఎం రేవంత్కు ప్రధాని ఫోన్

హైదరాబాద్ ప్రజావినికిడి:
ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేసి రాష్ట్రంలో వర్షాలు వరద పరిస్థితులను, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పలు జిల్లాల్లో భారీ వర్షం.. వరదతో వాటిల్లిన నష్టాన్ని సిఎం ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలను.. తీసుకున్న జాగ్రత్తలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానికి వివరించారు.ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందని సిఎం ప్రధానికి తెలిపారు. ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించినందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని మోడీ అభినందించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సేవలు అందించే హెలికాప్టర్లను పంపిస్తామని సిఎంకు ప్రధాని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన వరద సహాయక చర్యలు అందిస్తామని ప్రధాని తెలిపారు

## 24గంటలూ అప్రమత్తంగా ఉండండి

• వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు • ఎప్పటికప్పుడు సిఎంఒకు సమాచారం • అధికారుల సెలవులు రద్దు • అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దు • వర్షాలపై సిఎం రేవంత్రెడ్డి సమీక్ష



హైదరాబాద్ ప్రజావినికిడి:
రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమనుకుంటే తప్ప ప్రజలు బయటకి రావొద్దని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై సిఎం అత్యవసర సమీక్ష నిర్వహించారు. సీనియర్ మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, తుమ్మల నాగేశ్వర్రావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు తదితరులతో సిఎం ఫోన్లో రివ్యూ చేసి అప్రమత్తం చేశారు. సిఎస్, డిజిపి, మున్సిపల్, విద్యుత్, పంచాయతీ రాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని టెలి కాన్ఫరెన్స్లో ఆదేశించారు.**మిగతాది 2లో...**

## రెండు కుటుంబాలను బలి తీసుకున్న ఆర్థిక ఇబ్బందులు

ముగ్గురు పిల్లలకు విషమిచ్చి ఉరేసుకుని ఆత్మహత్య



2లో.

## విలయవాడ




2లో.

కాలనీలన్నీ జలమయం...
పలుచోట్ల 4 అడుగుల మేర వరద
నున్న ప్రాంతంలో ఇళ్లు, అండర్ పాస్ వద్ద 4 బస్సులు నీటమునిగిన వైనం
శివారు కండ్రిగ వద్ద రహదారిపై భారీగా నిలిచిన వరద నీరు

## తెలంగాణకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లు



2లో.

# వరుణుడి ప్రతాపం



హైదరాబాద్ ప్రజావినికిడి:
తెలుగు రాష్ట్రాల్లో జలవిలయం ప్రకంపనలు సృష్టిస్తోంది. వరద నీటి ఉధృతితో కాలనీల్లోని పలు ఇళ్లు నీట మునిగాయి. ప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. పలు ప్రాంతాలకు రాకపోకలు స్తంభించాయి. రైళ్లు రద్దు కావడంతోపాటు ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మహబూబాబాద్ సమీపంలోని అయోధ్య గ్రామంలో చెరువు కట్ట తెగింది. దీంతో విజయవాడ-కాజీపేట మార్గంలో రైళ్లు నిలిచిపోయాయి. ఇంటికన్నె-కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ ధ్వంసమైంది. ఎగువ, దిగువ రైలు మార్గాల్లో కంకర కొట్టుకుపోయింది. మహబాబూబాద్ శివారులో రైలుపట్టాలపై భారీగా వరదనీరు ప్రవహించడంతో మచిలీపట్నం, సింహపురి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో వాటిని ఆపేశారు.తాళ్లపూసలపల్లి వద్ద రైల్వేట్రాక్‌కు వరద తాకింది. దీంతో పందిళ్లపల్లి వద్ద 4 గంటలపాటు మహబూబ్‌నగర్-విశాఖ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. విజయవాడ-కాజీపేట మార్గంలో ట్రాక్ పైకి వరద చేరికతో 24 రైళ్లను నిలిపేశారు. సింహాద్రి, మచిలీపట్నం, గౌతమి, సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్, గంగా-కావేరి, చార్మినార్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసింది. వాయుగుండం తీరం దాటినప్పటికీ వర్షాలు వీడలేదు. తెలంగాణను శనివారం కూడా భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఏపీలో వర్షాలు కొద్దిగా తగ్గుముఖం పట్టినప్పటికీ గత రెండ్రోజులుగా కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పరవళ్లు తొక్కుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా ఐతవరం వద్ద రోడ్డుపైకి వరద నీరు రావడంతో ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాంతో, విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు. వరంగల్ వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో ఇప్పటికే రైళ్లు నిలిచిపోయాయి. అటు రైళ్లలో వెళ్లే మార్గం లేక, ఇటు బస్సులు కూడా నడవక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు కూడా నిలిచిపోగా ఆర్టీసీ బస్సులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు విజయవాడ బస్టాండ్ లో ఇబ్బందులు పడుతున్నారు.

### వరంగల్ జిల్లాలో ఐదుగురు మృతి

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షానికి ఐదుగురు వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి ఐదుగురు మృతి చెందారు. దీంతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో మందపల్లికి చెందిన వృద్ధురాలు మరణించింది. మలుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పశువులను మోతకు తీసుకెళ్లి వస్తుండగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందాడు. పరకాల గ్రామానికి చెందిన మరో వ్యక్తి చెరువులో చేపల వేటకు వెళ్లి గల్లంతు అయ్యి చివరికి శవంగా బయటకువచ్చాడు.

### చిమిర్యాల వాగు ఉధృతి

చిమిర్యాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఏపీ-తెలంగాణ సరిహద్దులో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తెలుగు రాష్ట్రాల సరిహద్దు రామాపురం వద్ద చిమిర్యాల వాగు ఉగ్రరూపం దాల్చింది. కోదాడ దిగువన చిమిర్యాల వాగు, పాలేరు భీకరంగా ప్రవహిస్తున్నాయి. కోదాడ నుంచి దిగువకు భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపైకి వరద నీరు చేరింది. దాంతో చిమిర్యాల వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. నల్లబండగూడెం వద్ద పాలేరు వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకుపోయింది. బస్సులో ఉన్న 30 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటికి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

### తెలంగాణ, విజయవాడ మధ్య రైళ్లు రద్దు

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. కేసముద్రం-ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసమైంది. కేసముద్రం రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికులకు పోలీసులు అల్పాహారం, నీరు అందించారు. ఈ రైల్వే ట్రాక్ పూర్తిస్థాయిలో దెబ్బతింది. రైల్వే ట్రాక్ కింద ఉండే కంకర మొత్తం వరదకు కొట్టుకుపోయింది. దీంతో విజయవాడ-కాజీపేట మార్గంలో పలు రైళ్లు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు 24 రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేసింది. రైల్వే అధికారులు కేసముద్రం-ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్‌ను పునరుద్ధరిస్తున్నారు. రైల్వేకు సంబంధించిన ట్రాక్‌లు కొట్టుకుపోవడంతో రైళ్ల రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. కాజీపేట, రాయనపాడులో ట్రాక్‌లు తెగిపోవడం రైళ్లు నిలిపివేశారు. 80 రైళ్లు రద్దు, మరో 48 రైళ్లను దారి మళ్లించారు. హైదరాబాద్ -విజయవాడ రూట్‌లోనే అత్యధిక రైళ్లు రద్దయ్యాయి. పలు ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఏపీలో 4 జిల్లాలకు రెడ్ అలర్ట్.. 3 జిల్లాలకు

### ఆరెంజ్ అలర్ట్

కుండపోత వర్షాలతో ఏపీ అతలాకుతలం అయింది. మరో 24 గంటల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు, విజయవాడలోని సింగ్ నగర్ లో పరిస్థితి దారుణంగా ఉంది. వరద దాటే ప్రయత్నం చేసిన ఓ మహిళ నీటిని దాటుతూ గుండెపోటుతో మృతి చెందింది. మృతదేహాన్ని తరలించలేక స్థానికులు కారుపై పెట్టారు. ఈ విషాదకర ఘటన గంగానమ్మ గుడి ఎదురుగా మసీదు రోడ్డులో చోటుచేసుకుంది. మొత్తం జలమయం కావడంతో సింగ్ నగర్ లో జనజీవనం స్తంభించింది.

# విలయవాడ





అమరావతి ప్రజావినికిడి: :
భారీ వర్షాలకు ఉమ్మడి కృష్ణా జిల్లా తడిసిముద్దయింది. వాగులు, వంకలు ఉగ్రరూపం దాల్చడంతో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు, వీధులు, రహదారులు నీటమునిగాయి. ఎక్కడికక్కడ జనజీవనం స్తంభించింది. గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఒకేరోజు 29 సెంటీమీటర్ల వర్షపాతం నమోదై రికార్డును సృష్టించింది. పలు ప్రాంతాల్లో వర్షం నీరు 4 అడుగుల మేర నిలవడంతో ఎటు చూసిన కాలనీలు, రోడ్లు చె రువులను తలపిస్తున్నాయి. ముఖ్యంగా విజయవాడ భా రీ వర్షాలకు చిగురుటాకులా గజగజ వణికింది. విజయ వాడ సిటీలోని ప్రధాన బస్టాండ్‌తో పాటు రైల్వేస్టేషన్ చు ట్టూ వరద నీరు చేరింది. అలాగే ఆటోనగర్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది. విజయవాడ శివారు కండ్రిగ వద్ద రహదారిపై భారీగా నీరు నిలిచిపోయింది. సింగ్‌నగర్, పైపుల రోడ్డు, సుందరయ్య నగర్, కండ్రిగ, రాజీవ్‌నగర్‌లు పూర్తిగా జలవలయంలో చిక్కుకుని చెరువులను తలపించాయి.
విజయవాడ నగరంలోని బుడమేరు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వరదనీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాం తాలకు వరద ఉద్ధృతి పెరిగింది. దీంతో దిగువన ఉన్న కాలనీలు, వీధులు వరదనీటితో నిండిపోయాయి. గుడివాడ నియోజకవర్గం నందివాడ మండలం పుట్టగుంట వ ద్ద వాగు ప్రమాదస్థాయిలో ప్రవహిస్తోంది. వంతెనకు నా లుగు అడుగుల మేరకు ప్రవాహం ఉంది. అధికారుల ఆ దేశాలతో గుడివాడ-హనుమాన్ జంక్షన్ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసేశారు. అంబాపురంపైన ఉ న్న పాములు కాలువ, వాగులేరు కట్టలు తెగిపోయాయి. తెలంగాణలో ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మున్నేరు వాగు ఏపీలో అదే రీతిలో ప్రవహిస్తోం ది. ఎన్టీఆర్ జిల్లాలోని పరివాహక గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లింగాల, పెనుగంచిప్రోలు వంతెనలపై ప్రమాదస్థాయిలో వరద చేరింది. ఎస్సీ కాలనీ, బోస్‌పేట జలమయం అయ్యా యి. ప లు చోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో అధికారులు విద్యుత్‌ను నిలిపివేశారు. రహదారుల పై గుంతలు పడటంతో రాకపోకలు నిలిచిపోయాయి.
కృష్ణా నదికి 1.91 లక్షల క్యూసెక్కుల వరద నవాబుపేట చెరువుకు గండి పడటంతో వరద ప్రవాహం పెరిగింది. కృష్ణా నదికి 1.90 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. బెల్లంకొండవారిపాలెంలో ఈదురుగాలులకు ఫారాల్లోని కోళ్లు పెద్ద సంఖ్యలో మృత్యువాతపడ్డాయి. కృష్ణా జిల్లావ్యాప్తంగా పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. కృష్ణా ప్రవాహం పెరగడంతో అవనిగడ్డ మండలంలోని పాత హెడ్డంక గ్రామస్తులను పునరావాస కేంద్రానికి తరలించారు.

## 24గంటలూ అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్‌పిలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సిఎం ఆదేశించారు. అధికారులు సెలవులు పెట్టొద్దని, సెలవులు పెట్టిన వారు వెంటనే రద్దు చేసుకొని వెంటనే పనుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సిఎం కార్యాలయానికి పంపాలని అన్నారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేసి రాష్ట్రంలో వర్షాలు వరద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వరదలతో వాటిల్లిన నష్టాన్ని సిఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రాణ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని సిఎం అమిత్ షాకు తెలిపారు. అవసరమైన తక్షణ సాయం అందిస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా సిఎంకు హామీ ఇచ్చారు.

## తెలంగాణకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు,హెలికాప్టర్లు



హైదరాబాద్ ప్రజావినికిడి:
భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వరద నీటిలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు, సహాయ చర్యలు ముమ్మరం చేసేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. తక్షణ సహాయంగా అదనంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లు పంపించాలని తాను విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఆదివారం బండి సంజయ్ తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ విషయాన్ని వెల్లండించారు. కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లిన విషయాల్లో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో మున్నేరు వాగులో చిక్కుకు పోయిన వారి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు తెలిపారు.
మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా కార్పెంటర్ పనులు చేసే 9 మంది వాగుపై ఉన్న ప్రకాష్ బ్రిడ్జి వద్ద చిక్కుకు పోయారని, వీరిని రక్షించేదుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని, హెలికాప్టర్లను తక్షణమే పంపించాలని కోరినట్లు వివరించారు. అలాగే ఖమ్మంలో 110 గ్రామాలు పూర్తిగా వరదలో చిక్కుకుపోయాయని తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు మున్నేరు వాగులో చిక్కుకున్న వారిని రక్షించేందుకు హెలికాప్టర్‌లు పంపిస్తామని అమిత్ షా హామీ ఇచ్చినట్టు బండి సంజయ్ వెల్లడించారు.

# రెండు కుటుంబాలను బలి తీసుకున్న ఆర్థిక ఇబ్బందులు

సంగారెడ్డి ప్రజావినికిడి:
సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో తల్లి తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భర్త ఆంజనేయులు మద్యానికి బానిసయ్యాడు. అతని కిడ్నీ ఫెయిల్ కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. భర్త అనారోగ్యం పాలవ్వడం, అర్థిక ఇబ్బందులు వెంటాడడంతో కుటుంబం పోషణ ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలను పోషించడంలో ఇబ్బందులు ఏర్పడడడంతో మనస్తాపానికి గురైన తల్లి సావిత్రి (28) తన ముగ్గురు పిల్లలు కుమారుడు జస్వంత్, చిన్మయి, చిత్రలకు విషమిచ్చి తాను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టిన అనంతరం మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమితం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

### మరో ఘటనలో

ఆన్‌లైన్ బెట్టింగ్, ఆర్థిక ఇబ్బందులు తాళలేక, ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తన ఇద్దరు చిన్నారులకు, భార్యకు తన ఇంట్లో ఊ పిరి అడగకుండా చేసి చంపి అనంతరం తాను ఉ రి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య కు ముందు మంచిర్యాలలో ఉన్న తన తండ్రి ఫోన్ లో మాట్లాడి ఆత్మహత్యకు పాల్పడుతున్నామని చె ప్పడంతో తండ్రి వెంటనే జీడిమెట్ల పోలీసులకు స మాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు సంఘట నా స్థలానికి చేరుకునే లోపే జరగాల్సిన దారుణం జరిగిపోయింది. కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధి గాజులరామారంలోని బాలాజీ లేఅవుట్ సహస్ర అపార్ట్ మెంట్‌లో గత మూడు సంవత్సరాల క్రితం మంచిర్యాలకు చెందిన వెంకటేష్ (40) వర్షిణి (38) కుటుంబం అద్దెకు దిగారు. వీరికి ఇద్దరు పిల్లలు రిషికాంత్ (11) నారాయణ స్కూల్‌లో 6 తరగతి చదువుతున్నాడు. విహంత్ (3) చిన్నవాడు. వెంకటేష్ నగరంలో సాఫ్ట్‌వేర్ ఉ ద్యోగం చేస్తూ జీవనం సాగిస్తునారు. గత కొద్దీ నె లలుగా ఆన్‌లైన్ లోన్స్‌తో ఇబ్బంది పడుతున్న వెం కటేష్ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతను తన భార్య వర్షిణి, ఇద్దరు చిన్నారులకు ఊపిరి అడకుండా చేసి తన ఇంట్లో గదిలో చంపి తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు.అయితే చనిపోయే ముందు తండ్రితో ఫోన్ లో మాట్లాడిన వెంకటేష్ తాము చనిపోతున్నట్లు చెప్పి ఈ దారుణనానికి ఒడిగట్టాడు. వెంటనే మృతుని తండ్రి వాచ్‌మెన్‌కు ఉదయం మూడు గంటల సమయం లో ఫోన్ చేసి వెంకటేష్ వారిని నిద్ర లేమని చెప్పా డు. అప్పుడు వారు లేవ లేదని తిరిగి 5:30 వచ్చి వాచ్‌మెన్ తలుపు కొట్టగా లేవడం లేదని, అనంత రం ప్రక్కన వారికి తెలుపగా ఇంట్లో వారంతా వి గత జీవులై ఉన్నారని జీడిమెట్ల పోలీసులకు సమాచారం ఇచ్చామని వాచ్‌మెన్ తెలిపారు. ఉదయం అపార్ట్‌మెంట్ వాసులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి వచ్చి చూసే సరికి పిల్లలు ఇద్దరు ఒక రూమ్ లో భార్య వర్షిణి మంచంపై విగత జీవులుగా పడి ఉన్నారు. భర్త వెంకటేష్ ఉరి వేసుకొని మృతి చెందారని, జీడిమెట్ల పోలీసులు తెలిపారు. కుటుంబ ఆత్మహత్య ఘటన స్థలానికి చేరుకున్న జీడిమెట్ల పోలీసులు సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. బాలానగర్ డివిజన్ ఏసిపి హనుమంతరావు ఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలు ఆరా తీయాలని సిబ్బందికి సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్ ఆర్థిక ఇబ్బందులే కారణమై ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించామని జీడిమెట్ల పోలీసులు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 2 సెప్టెంబర్ 2024

# విద్యార్థినుల జీవితాలతో చెలగాటమా..?

## పురుగుల అన్నమే పెరుగన్నమా..?

### భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు.. పద్మ రెడ్డి..



ప్రజావినికిడి,(రంగారెడ్డి జిల్లా):

జగిత్యాల జిల్లా మెటుపెల్లి మండలం పెద్దపూర్ మరియు గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినులు కలుషిత ఆహారం తిని అస్వస్థత గురైన సంఘటన మరిచిపోక ముందే రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం పాలమాకుల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పురుగుల అన్నం పెడితే ఇదేంటి అని విద్యార్థినులు ప్రశ్నిస్తే ఇంటి నుండి బాక్స్ తెచ్చుకొండని దురుసుగా మాట్లాడి విద్యార్థినుల కళ్ళల్లో కారం కొట్టిన సిబ్బందిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని విద్యార్థినులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు.. పద్మ రెడ్డి.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా పద్మ రెడ్డి మాట్లాడుతూ, యావత్ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినులు పాముకాటుకు గురై చనిపోయారని,అంటు వ్యాధులకు గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. విద్యార్థులు అంటే భావిభారత నిర్మాతలు అని అలాంటి వారికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచిన పాఠశాలల్లో కనీస సౌకర్యాలు సమకూర్చకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.పాఠశాలల్లో సిబ్బంది చెప్పినట్టు వినకుంటే విద్యార్థులను పరీక్షల్లో ఫెయిల్ చేస్తామంటూ సిబ్బంది బెదిరించడం హేయమైన చర్య అని అది భరించలేక ఒకవేళ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆగర్భశోకం ఎవరికి తెలుసని ప్రశ్నించారు. గత పది రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో గురుకుల పాఠశాలల్లో తనికీలు చేసిన మంత్రులు బట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్ లు విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తామని చెప్పిన అనతి కాలంలోనే ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని విద్యార్థులకు వెంటనే కనీస సౌకర్యాలు కల్పించి భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని పద్మ రెడ్డి డిమాండ్ చేశారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దుస్థితి

### కస్తూర్బా గాంధీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన పదిమంది టీచర్లపై బదిలివేటు..

### రాష్ట్రంలో అన్ని పాఠశాలల పై చర్యలు తీసుకుంటాం..

### పాల్మకుల కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్



ప్రజావినికిడి, (శంషాబాద్) సెప్టెంబర్ 01,
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం
పాల్మకుల కస్తూర్బా గాంధీ పాఠశాలలో నాణ్యతమైన భోజనం లేదని శుక్రవారం రోజున విద్యార్థులు ధర్నా చేయగా ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,రాష్ట్ర ముదిరాజ్ కొఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నరేందర్,శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ గురుకుల పాఠశాలకు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విద్యార్థులతో మాట్లాడిన తదనంతరం అధికారులకు జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,డైరక్టర్ కు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దుస్థితి అధికారుల నిర్లక్షంగా వహించారు.మా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలకు చర్యలు తీసుకుంటాం అని అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండించిన శ్రీధర్ బాబు మీ ప్రభుత్వ హాయంలో విద్యార్థులను హస్టలలో ఎలుకలు కోరికి ఆస్పత్రుల పాలైన పట్టించుకొనున్న దాఖలాలు ఎన్నో మీరు మాపై మాట్లాడతారా అంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు ఘాటు విమర్శించారు. మీరు చేసిన అప్పులను,తప్పులను సరిజేయడంలోనే మాప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల మేస్ చార్జిలను గ్రీన్చాన్లో ఉంచమన్నారాని మంత్రి తెలిపారు. గత మీ బిఆర్ఎస్ ప్రభుత్వహయం లో విద్యార్థుల లో 10 సంవత్సరాల పాలనలో ఫీజు రీయింబర్స్మెంట్, చెయ్యలేదని ఎద్దేవా చేశారు.కస్తూర్బా గాంధీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన పదిమంది టీచర్లపై బదిలివేటు వేశారు.




రాష్ట్ర చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ,గత ప్రభుత్వం 4 సంవత్సరాల నుండి ఏటువంటి వసతి విద్యార్థులకు అందలేదని రాష్ట్ర చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తన్విరాజ్ ముదిరాజ్,శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, చంద్రారెడ్డి,దవణాకర్ గౌడ్,కోటేశ్ గౌడ్, మహేందర్,బొబ్బిలి శేఖర్,రమేష్ కుమార్, ఆనంద్,అంజయ్య యాదవ్,రఫీక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల విద్యార్థులకు నా వంతు సహాయం చేస్తా...

### ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దు రెడ్డి..



ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 01,
పాలమాకుల విద్యార్థులకు తన వంతు సహాయం చేస్తానని ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దు రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల్ పాలమాకుల గ్రామంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు పలు సమస్యలతో సతమత మవుతున్నట్లుతన దృష్టికి వచ్చిందని వారికి తాను అండగా ఉంటానని ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దు రెడ్డి స్పష్టం చేశారు.పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నంలో కూరలో పురుగులు వస్తున్నట్లు. పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా లేవని విద్యార్థులు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నా చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు.మంచినీటి సౌకర్యం లేకపోవడంతో వారం రోజులకు ఒకసారి స్నానాలు చేస్తున్నట్లు విద్యార్థినిలు అధికారులకు వివరించినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మరోవైపు తాగునీటికి సైతం కటకట ఉన్నట్లు ఆయన తెలిపారు. వారికి సరియైన దుస్తులు సైతంలేకపోవడం తన దృష్టికి వచ్చిందని కందకట్ల సిద్దు రెడ్డి తెలిపారు.ఒకటి రెండు రోజుల్లో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలు తీర్చడానికి తన వంతు సహాయం చేస్తానని స్పష్టం చేశారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు తన సొంత డబ్బులతో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కొత్తపేట డివిజన్ లోని లోతట్టు ప్రాంతంలో పర్యటించిన

### కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం రోజు కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి లోతట్టు ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అలాగేజిహెచ్ఎంసి అధికారులు డి ఈ నవీన్ కుమార్,ఎఈ మాత్రు నాయక్,వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, గారితో కలిసి పర్యటించడం జరిగింది. కాలనీలలో ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా మాన్సూన్ సిబ్బందులతో వర్షపు నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లేందుకు మాన్ హోల్స్ అన్ని శుభ్రం చేయించి సహాయక చర్యలు చేపట్టడం జరిగింది. అనంతరం భారీ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని మరో 48 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మాన్సూన్,ఎమర్జెన్సీ టీం అంత అందుబాటులో వుండేలా చూసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు కూడా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

# చెట్ల కొమ్మలను వెంటనే తొలగించిన కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
కొత్తపేట డివిజన్ సత్యనగర్ కాలనీలో భారీగా కురుస్తున్న వర్షాలకు చెట్టు కూలిపోవడం జరిగింది.స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అక్కడికి వెళ్లి, అర్టికల్చర్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ వెంకటేష్ నిపిలిపించి చెట్టును,చెట్ల కొమ్మలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని వారిని కోరారు.

# తాత్కలికంగా వాయిదా వేసిన ఆరోగ్య మిత్రాల సమ్మె..



ప్రజావినికిడి, (హైదారాబాద్) :
గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ పై వివిధ రూపాలలో పోరాటం చేస్తున్న ఆరోగ్యం మిత్రాలు సెప్టెంబర్ 2 నుండి నిరవధిక సమ్మెకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.కానీ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా,పేద ప్రజలకూ కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి యొక్క ఆదేశానుసారం తమ యొక్క సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ఓ ప్రకటనలోపేర్కొన్నారు.౦

### మారం జగదీశ్వర్, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

# ఘనంగా పెన్షన్ విద్రోహ దినం.




ప్రజావినికిడి, (నాంపల్లి): తెలంగాణ రాష్ట్ర జేఏసీ మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని గన్పార్క్ అమర వీరులు స్తూపం వద్ద వర్షాన్నిసైతం లెక్క చేయకుండా పెద్ద ఎత్తున ఉద్యోగులు అమర వీరులకు నివాళ్లర్పించి సభను నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీపాల్ రెడ్డి,స్థితా ప్రజ్ఞ,గజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్),అధికారుల సంఘం ప్రతినిధులు వెంకట్,కృష్ణ యాదవ్, కేంద్ర సంఘం సభ్యులు కస్తూరి వేంకటేశ్వరులు,ఉమా దేవి,శైలజా,బొల్లిగిద్ద శంకర్,నాల్గవ తరగతి కేంద్ర సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,ఖాదర్ బిన్ హసన్,జిల్లా సభ్యులు విక్రం కుమార్,కే.ఆర్. రాజ్ కుమార్,ఉమర్ ఖాన్,కుర్రాడి శ్రీనివాస్, ఖలీద్ ఆహ్మద్, ముఖేమ్ ఖ్యురేషి, శ్రీధర్,రాజు,కృష్ణ ఇతర యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ పిలుపుమేరకు ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలతో గన్ పార్క్ ప్రాంగణం హోరెత్తించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ,కేంద్రం ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న విధానాన్ని వెంటనే మార్చుకోవాలని హెచ్చరించారు. ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్నివెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్,యుపిఎస్ వద్దురా ఓపీఎస్ ముద్దురా అని నినాదాలు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# అంబర్ పేటలో ఓ ఇంటి వద్ద కూలిన చెట్టు




ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పేట్ డివిజన్ చెన్నారెడ్డి నగర్ లో భారీ వర్షాల కారణంగా ఓ ఇంటి వద్ద చెట్టు నెలకు రాలింది. సమాచారం తెలుసుకున్న అంబర్ పెట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ జిహెచ్ఎంసి సిబ్బందిని,ఆర్టికల్చర్ సిబ్బందిని పిలిపించి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రానున్న రెండు రోజులు భారీ వర్షాలు ఉండడంతో డివిజన్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని,వర్షాల కారణంగా ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది, ఆర్టికల్చర్ సిబ్బంది లక్ష్మణ్,వివిధ పార్టీల నాయకులు దయాకర్ యాదవ్,రాము, నరేందర్ ముదిరాజ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ అమ్మవారి కల్యాణ మహెూత్సవానికి హాజరైన ఉప్పల శ్రీనివాస్..



ప్రజావినికిడి,(నాగోల్):ఎల్బీనగర్ లోని ఎరుకల నచరమ్మ కాలనీ ఆదర్శ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ లో జరిగిన శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ పోచమ్మ అమ్మవారి కళ్యాణానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ,ఆ గాలి పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.తన వంతుగా ఎన్నో దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గయ్య చైర్మెన్ రుపాని లింగ స్వామి,ప్రధాన కార్యదర్శి భీమన పల్లి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రాబోయే కాలంలో పెళ్ళిపందిరిలోనే చెక్కులను ఇచ్చే పద్ధతి ఉంటే పేదలకు మంచి జరిగే ఆస్కారం ఉంటది కాబట్టి పెళ్ళిపందిరి లోనే చెక్కుల అందేలా చూడాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఇస్తాను అన్న ముఖ్యమంత్రి ఇపుడు ఆ ఉసే లేదు,ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పక్కదోవపట్టిస్తున్నాడుఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చకుంటే ఊరుకొనేదిలేదు అని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సీఎస్కే గ్రీన్ విల్లా లో బాధలు అంతింత కాదయ్యా..

పట్టణ మున్సిపల్ పదవ వార్డులో పరిస్థితి మరీ ఘోరం..

కోట్ల రూపాయలు వెచ్చించి విల్లాలు కొని ఏమి లాభం..

రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాగానే సంపాదించుకున్నారు,

కొన్న వాళ్లు బాధలో ఉన్నారు..

ఇంతకు అసలు మేము షాద్ నగర్ మున్సిపాలిటీ లోనే ఉన్నామా..

అన్నీ చట్టబద్ధంగానే ఉన్నాయి కదా..

మేమేమైనా మున్సిపాలిటీకి టాక్స్ లు చెల్లించడం లేదా..

సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, అధికారులది కాదా?

షాద్ నగర్ పట్టణ భాజపా అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ డిమాండ్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సీఎస్కే గ్రీన్ విల్లా లోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని, అసలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని షాద్ నగర్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.షాద్ నగర్ పట్టణంలో సీఎస్కే గ్రీన్ విల్లా లో కోట్ల రూపాయలు వెచ్చించి విల్లాలనుకొన్నవారు అసలు షాద్ నగర్ మున్సిపాలిటీ కిందికి వస్తారా అని ఆయన ప్రశ్నిస్తున్నారు.గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గ్రీన్ విల్లా లోని రోడ్లన్నీ జలమయంగా మారి రాకపోగాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, మహిళలు వృద్ధులు స్కూల్ కి వెళ్లాల్సిన విద్యార్థులు ఈ రోడ్డుపై నడవడమే కష్టతరంగా మారిందని,అసలు ప్రభుత్వ అధికారులు ఎవరూ అక్కడ వైపు మళ్లీ చూడడం లేదని, ఈ విషయాన్ని మున్సిపల్ కౌన్సిలర్ గాని,లేదా చైర్మన్ గాని,లేదా కమిషనర్ గానిపట్టించుకుని సాధ్యమైనంత తొందరలో సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన కోరుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వాళ్ళు లక్షల్లో సంపాదన చేసుకుని వెళ్లిపోయారే కానీ కాలనీకి సంబంధించి ఏ రకమైన అభివృద్ధి పనులు చేయలేదని, ఇక్కడున్న విల్లాలన్ని చట్టబద్ధంగానే ఉన్నాయి కదా, మేమందరం సక్రమంగానే మున్సిపాలిటీ ట్యాక్సీలు చెల్లిస్తున్నాం కదా మరి మా గ్రీన్ విల్లా పై ఎందుకింత వివక్షత చూపుతున్నారని అధికారులను ఆయన ప్రశ్నిస్తున్నారు.అసలు పరిగి రోడ్డు నుండి సీఎస్కే గ్రీన్ విల్లా లోనికి రావడానికి ఉన్న రోడ్డును చూస్తే, విల్లాలో నివసిస్తున్న వారు ఎంత నరక బాధ అనుభవిస్తున్నారో ప్రజలందరికీ అర్థమవుతుందని, కానీ ఈ విషయము ప్రభుత్వానికి అధికారులకే కనిపించడం లేదని ఆయన వాపోతున్నారు.వర్షం తగ్గిన తర్వాత 10,12 గంటల వరకు కూడా ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో, ఇక్కడున్న వారికి అర్థమవుతుంది కానీ వచ్చి చూస్తే కదా అధికారులకు తెలిసేదని ఆయన అధికారులను అడుగుతున్నారు. సీఎస్కే ఎన్నికలంటూ గెలిచిన వారు కూడా ఈ సమస్యలకు సంబంధించి ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. మహిళలు,వృద్ధులు, పేషెంట్లు ద్విచక్ర వాహనము కూడా నడపలేటటువంటి స్థితిలో ఇక్కడి రోడ్లు ఉన్నాయని తెలియజేసరు ఇప్పటికైనా తక్షణమే మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ లేదా ఇతర అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని లేనిచో పై అధికారులకు ఈ విషయంపై కంప్లైంట్ చేస్తామని,కాదంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యమిస్తామని తెలిపారు.

# నాగోల్ డివిజన్ ను క్లీన్ & గ్రీన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..





ప్రజావినికిడి,(నాగోల్):
నాగోల్ డివిజన్ లోని నాగోల్ వర్డ్ ఆఫీసు లో డివిజన్ కి నూతన సానిటేషన్ డిఈ గా వచ్చిన నీలిమ నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..అనంతరం వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.నాగోల్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో శానిటైజేషన్ శుభ్రత కొరకు చొరవ తీసుకోవాలని నాగోల్ డివిజన్ క్లీన్ & గ్రీన్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని గణపతి మండపాల దగ్గర ప్రతిరోజు క్లీన్ చేయాలి.అగ్ని ప్రమాదాలు జరగకుండా మండపాల దగ్గర ఒక వాటర్ డ్రమ్ లాంటివి ఏర్పాటు చేయాలి, అలాగే ప్రతి మండపాల దగ్గర గార్బేజ్ కవర్లను కూడా ఏర్పాటు చేయాలి.లిఫ్ట్ చేయడానికి కూడా సులువుగా ఉంటోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ రవీంద్ర బాబు,జవాన్ లక్ష్మయ్య,ఎస్ఎఫ్ఎ శ్రీనివాసచారి,వెంకటస్వామి, తన్వీర్,రవి,కుమార్, మహిపాల్ రాంకీ సూపర్వైజర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల పరిశీలన

## కమిషనర్ రంగనాథ్



బేగంపేటలో లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న రంగనాథ్

హైదరాబాద్ ప్రజావినికిడి:
భాగ్యనగరంలో శని, ఆదివారాల్లో కురిసిన భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాలను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పరిశీలించింది. వరద ప్రభావిత ప్రాంతాలు, అక్కడి పరిస్థితులు, అడ్డంకులను క్షేత్రస్థాయిలో గుర్తించింది. చెరువులు, నాలాల కబ్జా వల్ల కలిగే ఇబ్బందులను ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి వివరించే ప్రయత్నం చేసింది.

జీహెచ్ఎంసీలో అంతర్భాగంగా ఉన్న డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్)ను వేరు చేయడంతోపాటు చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతను అప్పగిస్తూ ప్రభుత్వం హైడ్రాకు రూపమిచ్చింది. ఈ మేరకు జూలై 19న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాతి రోజే హైడ్రా కమిషనర్‌గా ఏవీ రంగనాథ్ బాధ్యతలు స్వీకరించారు. వెంటనే చెరువుల ఆక్రమణలపై దృష్టిపెట్టి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన భవనాల కూల్చివేతల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.అయితే గత 40 రోజుల్లో నగరంలో పలుమార్లు వర్షం కురిసినా శని, ఆదివారాల మాదిరిగా ముసురుపట్టి వివిధ ప్రాంతాలు మునకేసే పరిస్థితి కనిపించలేదు. ఈ రెండు రోజుల వర్షాలతో నగరంలోని అనేక ప్రాంతాల్లో జనజీవనం స్తంభించడంతోపాటు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్నిచోట్ల ఇళ్లలోకి వరద ప్రవేశించింది. రోడ్లపై భారీగా వర్షపునీరు నిలిచిపోవడంతో పలుచోట్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది.

ఈ పరిణామాల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగంలోకి దిగారు. శని, ఆదివారాల్లో అనేక ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. షేక్‌పేట, టోలిచౌకి, బేగంపేట తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. నీళ్లు నిండిన రహదారులు, కాలనీల్లో తిరుగుతూ ఓపక్క డీఆర్ఎఫ్ సహాయ చర్యలను పర్యవేక్షిస్తూనే మరోపక్క ఆ ముంపునకు కారణాలను వారికి వివరించారు. చెరువులు, నాలాల కబ్జాల వల్లే ఈ విపత్కర పరిస్థితులు వస్తున్నాయని, దీని ప్రభావం కబ్జా చేసిన వారి కంటే ఎక్కువగా సామాన్యులపై ఉంటోందని చెప్పారు. ఎవరికి వారు బాధ్యతగా మెలిగేలా, కబ్జాలు, ఆక్రమణలపై వారు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# టీఎంసీకి ఎదురుదెబ్బ..
# అసోం పార్టీ అధ్యక్షుడు రాజీనామా

తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి అసోంలో ఎదురుదెబ్బ తగిలింది. అసోం టీఎంసీ పార్టీ అధ్యక్షుడు రిపున్ బోరా ఆదివారం పార్టీకి రాజీనామా చేశారు. అసోం ప్రజలు టీఎంసీని పశ్చిమ బెంగాల్‌లోని 'ప్రాంతీయ పార్టీ'గా పరిగణిస్తున్నారని, కానీ అసోంలో తమ పార్టీగా అంగీకరించడానికి ఇష్టపడటం లేదని ఆయన అన్నారు. అంతేకాదు అసోంలో టీఎంసీకి ఆమోద యోగ్యంగా ఉండాలని పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి పలు సూచనలు చేశామని గుర్తు చేశారు. అయినప్పటికీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీకి రాసిన లేఖలో రిపున్ బోరా స్పష్టం చేశారు.

**పట్టించుకోలేదు**

జాతీయ స్థాయిలో అస్సామీ నేతను చేర్చుకోవాలని, కోల్‌కతాలోని టోలీగంజ్‌లోని భారతరత్న డాక్టర్ భూపేన్ హజారికా నివాసాన్ని వారసత్వ ప్రదేశంగా ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. కూచ్ బెహార్‌లోని మధుపూర్ సత్రాన్ని



సాంస్కృతిక కేంద్రంగా మార్చాలని కూడా సూచించినట్లు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు గత ఏడాదిన్నర కాలంగా అభిషేక్ బెనర్జీ, మమతా బెనర్జీలను కలవాలని ప్రయత్నించినా సఫలం కాలేదని రిపున్ బోరా తెలిపారు. రెండేళ్లకు పైగా టీఎంసీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఈ సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని పునరావృత సమస్యలు మా పురోగతికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు.

**అనేక సార్లు సూచనలు**

మాజీ రాజ్యసభ సభ్యుడు, అసోంలో టీఎంసీకి ఆమోదయోగ్యంగా ఉండాలని పార్టీ అధిష్టానానికి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అనేక సూచనలు ఇచ్చామన్నారు. కానీ అవి కూడా అమలు కాలేదని చెప్పారు. తాను రెండేళ్లకు పైగా అసోం టీఎంసీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో విస్తృతంగా సంభాషించానని చెప్పారు. దురదృష్టవశాత్తూ అనేక అంశాల పెండింగ్ నేపథ్యంలో అసోంలోని చాలా మంది ప్రజలు %టీఎ%ని పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ పార్టీగా చూడడానికి దారితీశాయన్నారు. ఈ క్రమంలో అసోం ప్రజలు వేరే రాష్ట్రానికి చెందిన పార్టీని అంగీకరించడానికి ఇష్టపడటం లేదన్నారు. అనేక సవాళ్లకు తగిన పరిష్కారం లేకపోవడంతో తాను ఈ కఠినమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చిందన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో మరో దారుణం

**కోల్‌కతా :** కోల్‌కతాలోని ఆర్ జి కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. దాంతో స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అన్ని కోర్టులు ఈ అంశంలో జోక్యం చేసుకున్నాయి. అలాంటి వేళ.. కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఓ నర్సు పట్ల చికిత్స తీసుకుంటున్న వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడు. దాంతో ఆసుపత్రి వైద్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్‌లోని బీర్భుం జిల్లాలోని ఇలంబజార్ ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది. తీవ్ర జర్వంతో బాధపడుతున్న వ్యక్తిని అతడి కుటుంబ సభ్యులు శనివారం రాత్రి ఇలాంబజార్ ఆరోగ్య కేంద్రానికి తీసుకు వచ్చారు. అతడికి అత్యవసర చికిత్స అందించే క్రమంలో.. సలైన్ పెట్టేందుకు నర్సు యత్నించింది. ఆమె పట్ల అతడు అసభ్యకరంగా ప్రవర్తించాడు. అంతే కాకుండా ఆమెను తీవ్రంగా దూషించాడు.




చికిత్సకు సహకరించేలా చూడాలంటూ అతడి కుటుంబ సభ్యులకు నర్స్ సూచించింది. అయినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ విషయాన్ని ఆమె ఆసుపత్రి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లింది. వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయంపై ఆసుపత్రి నర్స్ స్పందించారు. ఆసుపత్రిలో తమకు భద్రతే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అతడు.. తన కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ విధంగా వ్యవహరించమే అందుకు కారణమన్నారు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యుడు డాక్టరు మసిదుల్ హసన్ మాట్లాడారు. చోటాచక్ గ్రామానికి చెందిన అబ్బాస్ ఉద్దీన్ తీవ్ర జర్వంతో ఆసుపత్రికి వచ్చాడని తెలిపారు. చికిత్స అందించే క్రమంలో నర్స్ పట్ల అతడు అసభ్యకరంగా ప్రవర్తించాడన్నారు. దీంతో ఇలంబజార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. అతడిని వారు అరెస్ట్ చేశారని చెప్పారు.

# వందే భారత్ స్లీపర్ కోచ్‌లను రిలీజ్ చేసిన మంత్రి

దేశంలో త్వరలోనే స్లీపర్ వందే భారత్ రైళ్లు ప్రారంభం కానున్నాయి. ఈ రైలు దేశంలోని వివిధ రైల్వే మార్గాల్లో ప్రయాణించనుంది. ఈ క్రమంలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు(సెప్టెంబర్ 1న) బెంగళూరులోని ప్రొడక్షన్ యూనిట్‌ని సందర్శించి అక్కడ వందే భారత్ స్లీపర్ ట్రైన్ సెట్ ఉత్పత్తిని పరిశీలించారు. ఆ క్రమంలో బీఈఎంఎల్ ఫెసిలిటీలో వందే భారత్ స్లీపర్ కోచ్‌కు సంబంధించిన ప్రోటోటైప్ వెర్షన్‌ను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కోచ్‌ల గురించి కీలక విషయాలను వెల్లడించారు. వందే భారత్ స్లీపర్ రైలు రూపకల్పన, లోపలి భాగం చాలా ఆకర్షణీయంగా ఉందని, అందులో ప్రపంచ స్థాయి సౌకర్యాలు ప్రయాణీకులకు అందించబడుతున్నాయని తెలిపారు.

**సౌకర్యాలు, సెఫ్టీ**

వందే భారత్ స్లీపర్ రైలు.. సౌకర్యం, భద్రత, సామర్థ్యం పరంగా కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తుందని రైల్వే మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ రైలులో యుఎస్‌బీ ఛార్జింగ్, పబ్లిక్ ప్రకటనలు, దృశ్య సమాచార వ్యవస్థ, ఇన్‌సైడ్ డిస్ప్లే ప్యానెల్లు, సెక్యూరిటీ కెమెరాలు, మాడ్యులర్ ప్యాంట్రీతోపాటు ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు ఉన్నాయి. ఇంకా వికలాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. మొదటి %ూజ% కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణికులకు హాట్ వాటర్ షవర్ సౌకర్యం కూడా అందించబడుతుంది.

**వందే భారత్ స్లీపర్ రైలులో ఉన్న సౌకర్యాలు**

ప్యానెల్స్‌తో క్లాస్ ఇంటీరియర్
ఏరోడైనమిక్ బాహ్య రూపం
మాడ్యులర్ చిన్నగది
వికలాంగులకు ప్రత్యేక బెర్త్‌లు, మరుగుదొడ్లు
ఆటోమేటిక్ తలుపులు
సెన్సార్ ఆధారిత ఇంటర్ కమ్యూనికేషన్ డోర్
చివరి గోడపై రిమోట్‌గా పనిచేసే ఫైర్ బారియర్ తలుపులు
లోకో పైలట్ కోసం టాయిలెట్



ఫస్ట్ క్లాస్ %ూజ%లో వేడి నీటి షవర్లు
ఛార్జింగ్ సదుపాయంతో ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్
బహిరంగ ప్రకటన, దృశ్య సమాచార వ్యవస్థ
పెద్ద లగేజీ సౌకర్యం గది

**ఛార్జీలు**

వందేభారత్ రైలు డిజైన్‌ను మెరుగుపరుస్తున్నామని, అనుభవాల నుంచి నేర్చుకుని దాన్ని మరింత మెరుగుపరుస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. వందేభారత్ మెట్రోకు కూడా ఇదే సూత్రాన్ని అవలంబిస్తామని అశ్విని వైష్ణవ్ అన్నారు. 16 కోచ్‌లతో కూడిన వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కి.మీ ప్రయాణిస్తుందన్నారు. ఈ రైలులో ఆక్సిజన్ స్థాయిలు, వైరస్ రక్షణ వంటి అదనపు ఫీచర్లు కూడా ఉన్నాయన్నారు. ఈ రైలు మధ్యతరగతి ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో దీని ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయన్నారు. తదుపరి పరీక్షల కోసం ఈ రైలు ట్రాక్‌లోకి తీసుకెళ్లడానికి ముందు 10 రోజుల్లో పరీక్ష చేయించుకోవాలని కేంద్ర మంత్రి అధికారులకు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ఈ రైలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు.

**మూడు వెర్షన్లు**

వందే భారత్ రైలులో మూడు వెర్షన్లు ఉన్నాయి. చైర్ కార్, స్లీపర్, మెట్రో. ఇప్పటివరకు ప్రభుత్వం వందే భారత్ రైళ్లకు చైర్ కార్ వెర్షన్‌ను ప్రారంభించింది. వందేభారత్ స్లీపర్ కోచ్ నిర్మాణాన్ని తాజాగా ఆవిష్కరించారు. ఈ వందే భారత్ స్లీపర్ కోచ్‌ల దృష్టి ప్రయాణికుల సౌకర్యాలపైనే ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. ముందుగా ఐదు నుంచి ఆరు నెలల పాటు ట్రైన్‌సెట్‌ను పరీక్షిస్తామని, ఆ తర్వాతే ప్రారంభిస్తామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. స్లీపర్ రైలు కూడా చైర్ కార్ మాదిరిగానే అదే సాంకేతికతపై ఆధారపడి ఉంటుందన్నారు. కాబట్టి ఇది శబ్దం లేని ప్రయాణాన్ని అందిస్తుందన్నారు.

## బాలికపై లైంగిక వేధింపులు..
## బీజేపీ నేత అరెస్ట్, పార్టీ నుంచి బహిష్కరణ

**డెహ్రాడూన్:** బీజేపీ నేత ఒక బాలికను లైంగికంగా వేధించాడు. అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఆ బీజేపీ నేతను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి బీజేపీ బహిష్కరించింది. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 24న సోదరులతో కలిసి మేకలు మేపేందుకు వెళ్లిన 14 ఏళ్ల కుమారెకు బీజేపీ బ్లాక్ అధ్యక్షుడు భగవత్ సింగ్ బోరా చాకెట్లు ఇచ్చాడని, బాలికను లైంగికంగా వేధించాడని, అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆమె తల్లి ఆరోపించింది. ఆగస్ట్ 30న పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. కాగా, కోర్టు, వైద్యులు, శిశు సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) ఎదుట ఆ బాలిక స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేత భగవత్ సింగ్ బోరాపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఆయనను శనివారం రాత్రి అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు ఈ సంఘటన దురదృష్టకరమని బీజేపీ పేర్కొంది. భగవత్ సింగ్ బోరాను పార్టీ నుంచి బహిష్కరించినట్లు వెల్లడించింది. 'పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి నిందితుడ్ని తొలగించాం.

## హైదరాబాద్ వస్తున్న
## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..!




మధ్యప్రదేశ్ జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ఆదివారం నాగ్‌పూర్‌కు దారి మళ్లించారు. విమానంలో బాంబు బెదిరింపు కారణంగా జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన 6ఈ-7308 విమానం ఆదివారం ఉదయం నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించామని ఎయిర్‌లైన్ పేర్కొంది. నాగ్‌పూర్‌లో విమానం ల్యాండ్ అయిన తర్వాత, ప్రయాణికులను దింపివేసి.. ఆ తర్వాత తనిఖీలు నిర్వహించినట్లు చెప్పింది. విమానంలోని వాష్‌రూమ్‌లో పేపర్‌పై బాంబు బెదిరింపు పేపర్ లభ్యమైందని పోలీసులు తెలిపారు. భద్రతా సంస్థలు విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదన్నారు. ఆ తర్వాత అదే విమానంలో ప్రయాణికులను గమ్యస్థానానికి తరలించనున్నట్లు ఆ అధికారి తెలిపారు. ఈ నెల 22న ముంబయి ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దాంతో విమానాన్ని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించి.. ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే ఎమర్జెన్సీని ఎత్తివేశారు. విమానంలోని టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై 'ఫ్లైట్‌లో బాంబు ఉంది' అనే సందేశం కనిపించింది. 22న ముంబయి నుంచి తిరువనంతపురం వెళ్తుండగా ఎయిర్ ఇండియా విమానం %ూ×%657లో హెచ్చరిక పేపర్ గుర్తించినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు తెలిపారు.

## రేవంత్ రెడ్డి గారి కాన్సెప్ట్ ఇప్పటికైనా అర్థమైందా?



హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తూ 'హైడ్రా' కదం తొక్కుతున్న సంగతి తెలిసిందే. దీనిపై సినీ నటుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు స్పందించారు. వర్షాలు పడి తూములు తెగిపోయి, చెరువులు, నాలాలు ఉప్పొంగి అపార్ట్ మెంట్ లలోకి కూడా నీళ్లు రావడం, కొన్ని సామాన్య ప్రాణాలు కూడా బలికావడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. అందుకు ముఖ్య కారణం చెరువులను, నాలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేయడమేనని నాగబాబు స్పష్టం చేశారు. "తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపట్టిన హైడ్రా కాన్సెప్ట్ ఇప్పటికైనా అర్థమైందా? రేవంత్ రెడ్డి గారు తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని, నిబద్ధతతో కూడిన చర్యలను మనమందరం అభినందిద్దాం. రేవంత్ రెడ్డి గారూ... మా సంపూర్ణ సహకారం మీకే" అంటూ నాగబాబు సోషల్ మీడియాలో స్పందించారు.

## మణిపూర్‌లో కాల్పులు..
**మహిళ మృతి, ఆమె కుమార్తె ఇద్దరు పోలీసులకు గాయాలు**



**ఇంఫాల్:** మణిపూర్‌లో అనుమానిత తిరుగుబాటుదారులు కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో ఒక మహిళ మరణించింది. 12 ఏళ్ల ఆమె కుమార్తెతోపాటు ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. కుకీ తీవ్రవాదులు ఆ మహిళను కాల్చి చంపినట్లు మైతీలు ఆరోపించారు. అలాగే ఒక ఇంటిపై డ్రోన్ ద్వారా బాంబు దాడి జరిగినట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో కుకీల ఆధిపత్యం ఉన్న కాంగ్‌పోక్పిలోని నఖుజాంగ్ గ్రామం నుంచి మైతీల ఆధిపత్యం ఉన్న ఇంఫాల్ వెస్ట్‌లోని కదంగ్‌బండ్ వైపు కాల్పులు జరిగాయి. దీంతో కదంగ్‌బండ్ నుంచి కూడా కాల్పులు ప్రారంభమయ్యాయి. కాగా, కాల్పుల్లో గాయపడిన కదంగ్‌బండ్‌కు చెందిన 31 ఏళ్ల నగాంగ్‌బామ్ సుర్బాలా అనే మహిళను ఇంఫాల్‌లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)కు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. కుకీ ఉగ్రవాదులు ఆ మహిళను హతమార్చారని మైతీలు ఆరోపించారు. అయితే కాంగ్‌పోక్పిలోని కుకీ గ్రామాలపై మైతీలు తొలుత కాల్పులు జరిపినట్లు కుకీ తెగకు చెందిన వారు సోషల్ మీడియాలో కౌంటర్ ఆరోపణలు చేశారు. మరోవైపు ఇరువైపులా కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు పోలీసులు కూడా గాయపడినట్లు చెప్పారు. అయితే గాయపడిన పోలీసులకు ఎలాంటి ప్రమాదం లేదని వెల్లడించారు. కాగా మణిపూర్‌లోని మెజారిటీ వర్గమైన మైతీలకు రిజర్వేషన్ కల్పించడాన్ని మైనారిటీ వర్గమైన కుకీలు వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో 2023 మే నుంచి ఈ రెండు జాతుల మధ్య ఘర్షణలు, పోరాటాలు జరుగుతున్నాయి. దాడులు, ప్రతి దాడుల్లో వందలాది మంది మరణించగా వేలాది మంది నిరాశ్రులయ్యారు.

## 1962 ఇండో-చైనా యుద్ధం నాటి
## మోర్టార్ స్మోక్ బాంబు లభ్యం..?

భారత్-చైనా దేశాల మధ్య 1962లో జరిగిన యుద్ధం సమయంలో చైనా వినియోగించిన మోర్టార్ స్మోక్ బాంబు అస్సాంలో లభ్యమైంది. ఇది చైనాలో తయారు చేసిన బాంబు అని సోనిత్ పూర్ ఎస్పీ తెలిపారు. 1962 యుద్ధంలో ఈ బాంబును దట్టమైన పొగను వ్యాపింపజేయడానికి ఉపయోగించినట్లు చెప్పారు. అస్సాంలోని సోనిత్ పూర్ జిల్లాలో ఈ మోర్టార్ స్మోక్ బాంబును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జౌగాపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం సేసా నదిలో ఓ వ్యక్తి చేపల వేటకు వెళ్లాడు. నదిలో రెండు అంగుళాల పొడవు కలిగిన పేలుడు పదార్థాన్ని గుర్తించాడు. దానిని బయటకు తీసుకొచ్చాడు. ఈ విషయాన్ని స్థానిక మిషనరీ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అతని వద్దకు చేరుకుని స్మోక్ బాబును స్వాధీనం చేసుకున్నారు. సోనిత్ పూర్ ఎస్పీ బరున్ పుర్కాయస్త ఇచ్చిన సమాచారం మేరకు ఆర్మీ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. లెఫ్టినెంట్ కల్నల్ అభిజిత్ మిశ్రా నేతృత్వంలోని మిసామరి క్యాంప్‌కు చెందిన ఆర్మీ బృందం ఆ మోర్టార్ స్మోక్ బాంబును ధ్వంసం చేసింది. ఈ మోర్టార్ స్మోక్ బాంబు ఒక రకమైన మందుగుండు సామాగ్రి. శత్రువుల కాల్పులను నివారించడానికి, శత్రువుల నిఘా నుంచి తప్పించుకోవటానికి ఈ స్మోక్ బాంబును వినియోగించేవారని ఎస్పీ తెలిపారు.

# 'కాంతార' ప్రీక్వెల్‌లో జూ.ఎన్టీఆర్?



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూ.ఎన్టీఆర్ ప్రస్తుతం కర్ణాటక పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఫ్యామిలీతో కలిసి మంగళూరు వెళ్లిన తారక్.. అక్కడ ఉన్న ప్రముఖ దేవాలయాలను సందర్శిస్తున్నారు. శనివారం నాడు ఉడిపిలోని శ్రీకృష్ణ మఠంను దర్శించుకున్న తారక్ ఆదివారం కొల్లురులోని మూకాంబిక అమ్మవారి ఆలయానికి వెళ్లారు. కాంతార నటుడు రిషబ్ శెట్టితో కలిసి ఉదయం పంచెకట్టులో ఆలయానికి వెళ్లిన తారక్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అయితే దర్శనం అనంతరం ఆలయం నుంచి బయటకు వస్తూ మీడియాతో ముచ్చటించారు తారక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రిషబ్ శెట్టితో కలిసి శ్రీకృష్ణ మఠం, మూకాంబిక అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది. ఇటువంటి దివ్యమైన ప్రదేశంలో సినిమాల అప్‌డేట్‌ల గురించి స్పందించాలని లేదు అంటూ వెల్లడించాడు. అయితే ఒక రిపోర్టర్ అడుగుతూ.. కాంతార ప్రీక్వెల్‌లో మీరు నటిస్తున్నారు అని వార్తలు వస్తున్నాయి అందులో నిజం ఎంత అని అడుగగా.. తారక్ చెబుతూ.. రిషబ్ షెట్టి అలాంటివి ప్లాన్ చేయాలి. ఆయన ప్లాన్ చేస్తే చేయడానికి నేను రెడీగా ఉన్నా అంటూ తారక్ చెప్పుకోచ్చాడు.



# మంచి ప్యామిలీ ఎంటర్‌టైనర్

## 'మారుతి నగర్ సుబ్రమణ్యం'పై సూపర్ స్టార్ మహేష్ బాబు

తొలిసారి రావు రమేష్ ప్రధాన పాత్రలో నటించిన హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం 'మారుతి నగర్ సుబ్రమణ్యం'. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ఇటువంటి వినోదాత్మక సినిమా తీసినందుకు 'మారుతి నగర్ సుబ్రమణ్యం' చిత్ర బృందాన్ని సూపర్ స్టార్ మహేష్ బాబు అభినందించారు. చిత్ర బృందం మీద ప్రశంసలు కురిపించారు. మంచి సినిమాలకు మద్దతు ఇవ్వడంలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఎప్పుడూ ఓ అడుగు ముందుంటారు. సినిమాలో ఆయనకు నచ్చిన విషయాలు చెప్పడంతో పాటు తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఉంటారు. ఇప్పుడు 'మారుతి నగర్ సుబ్రమణ్యం' సినిమాకు కూడా మహేష్ బాబు రివ్యూ ఇచ్చారు. ఈ మధ్య కాలంలో వచ్చిన మంచి వినోదాత్మక చిత్రాల్లో 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ఒకటని సూపర్ స్టార్ మహేష్ బాబు తెలిపారు. 'హిలేరియస్ రైడ్' అంటూ సినిమాకు షార్ట్ అండ్ స్వీట్ ట్యాగ్‌లైన్ ఇచ్చారు. తన ట్వీట్‌లో సమర్పకురాలు తబితా సుకుమార్, చిత్ర బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. మహేష్ ట్వీట్ చూస్తే... ఆయన సినిమాను చాలా ఎంజాయ్ చేసినట్టు అర్థం అవుతోంది. ఆయన ప్రశంసలతో 'మారుతి నగర్ సుబ్రమణ్యం' చిత్ర బృందం అమితానందంలో ఉంది. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించిన ఈ సినిమా తబితా సుకుమార్ సమర్పణలో విడుదలైంది. కుటుంబ ప్రేక్షకులతో పాటు యువతరం సైతం ఈ సినిమాను ఎంజాయ్ చేస్తోంది. థియేటర్లలో నవ్వుల పండగ స్పష్టంగా కనబడుతోంది. ఈ చిత్రాన్ని పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు.

# అంతిమంగా సినిమా బతకాలి..

## హేమ కమిటీ రిపోర్ట్‌పై స్పందించిన మమ్ముట్టి




మలయాళం సినీ ఇండస్ట్రీ ప్రస్తుతం కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మలయాళ ఇండస్ట్రీలో మహిళలపై జరుగుతోన్న వేధింపులపై కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీని ఏర్పాటు చేయగా.. ఈ కమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. అయితే ఈ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌పై తాజాగా మెగాస్టార్ మమ్ముట్టి స్పందించాడు. ఈ పోస్ట్ మలయాళ సినిమా ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితుల ఆధారంగా చేసింది. ఇన్ని రోజులు ఈ ఘటనపై స్పందించకపోవడానికి కారణం. ఆరోపణలు ఎదుర్కొంటున్న నటీనటులు, అండగా ఉండే అసోసియేషన్ స్పందించాలి. నేను కూడా నటుడిగా నా అభిప్రాయాన్ని తెలియజేయాలని అనుకున్నాను. సినిమా అనేది సమాజానికి ప్రతిరూపం. సమాజంలోని మంచి చెడులన్నీ సినిమాలో ఉంటాయి. సినిమా పరిశ్రమ అంటే సమాజం చాలా శ్రద్ధ చూపుతుంది. అందుకే అక్కడ జరిగే చిన్న సమస్య అయిన పెద్దగా కనిపిస్తుంది. ఈ రంగంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిత్ర నిర్మాతలు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి. ఎన్నడూ జరగకూడనిది ఘటనలు ఏదైనా జరిగిన తర్వాత సినిమా పరిశ్రమను అధ్యయనం చేసి, పరిష్కారాలను సూచించడానికి, అలాగే చర్యలను చేపట్టడానికి ఒక నివేదికను సిద్ధం చేయడానికి ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీని ఏర్పాటు చేసింది. హేమ కమిటీని నివేదికలో వివరించిన సిఫార్సులు మరియు పరిష్కారాలను మేము హృదయపూర్వకంగా స్వాగతిస్తాము అలాగే మద్దతు ఇస్తున్నాము. వాటిని అమలు చేసేందుకు సినీ పరిశ్రమలోని అన్ని సంఘాలు తేడా లేకుండా చేతులు కలపాల్సిన సమయం ఆసన్నమైంది. వచ్చిన ఫిర్యాదులపై పోలీసుల విచారణ ముమ్మరంగా సాగుతోంది. జస్టిస్ హేమ కమిటీ నివేదిక పూర్తి వెర్షన్ కోర్టు ముందు ఉంది. పోలీసులు నిజాయితీగా విచారణ చేయనివ్వండి. శిక్షలను కోర్టు నిర్ణయించనివ్వండి. సినిమాలో 'పవర్‌హౌస్' అనేదే లేదు. సినిమా అంటే అలాంటివి ఉండే ఫీల్డ్ కాదు. కమిటీ నివేదికలోని ఆచరణాత్మక సిఫార్సులను అమలు చేయాలని, చట్టపరమైన అడ్డంకులు ఉంటే అవసరమైన చట్టాన్ని రూపొందించాలని జస్టిస్ హేమ అభ్యర్థించారు. అంతిమంగా సినిమా బతకాలి అంటూ మమ్ముట్టి రాసుకోచ్చాడు.

# వెన్నులో వణుకు పుట్టింది .. కాన్సెర్ట్ క్యాన్సిల్ చేశా



కోల్‌కతా జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన గురించి తెలిశాక తన వెన్నులో వణుకు పుట్టిందని గాయని శ్రేయా ఘోషల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఆ నగరంలో జరగాల్సిన తన కాన్సర్ట్‌ను వాయిదా వేసుకున్నారు. ఈవిషయాన్ని తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల రక్షణ కోసం ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. 'ఇటీవల కోల్‌కతాలో జరిగిన భయంకరమైన, హేయమైన సంఘటనతో నేను చాలా బాధపడ్డాను. అది నాపై తీవ్ర ప్రభావం చూపింది. అది పూర్తిగా క్రూరమైన చర్య. ఆ విషయం తెలిశాక నా వెన్నులో వణుకు పుట్టింది. సిటీలో సెప్టెంబర్‌లో జరగాల్సిన నా సంగీత విభావరిని వాయిదా వేసుకుంటున్నా. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తాను. ఈ కచేరీ సంగీత ప్రియులకు ఎంతో అవసరం. కానీ దానికంటే మహిళల గౌరవం, వారి భద్రత కోసం నేను ప్రార్థిస్తున్నాను. అందుకే ఈ షోను వాయిదా వేస్తున్నా. నా నిర్ణయాన్ని మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో నిందితుడికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది.




# సెప్టెంబర్ 7న భలే ఉన్నాడే!

టాలీవుడ్ యువ కథానాయకుడు ఈ ఏడాది వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే 'నా సామి రంగా', 'పురుషోత్తముడు', తిరగబడరసామి అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా జె.శివసాయివర్ధన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'భలే ఉన్నాడే!'. ఈ సినిమాలో మనీషా కంద్కూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మారుతి టీమ్ ప్రొడక్ట్ సంస్థ సమర్పిస్తోంది. ఎన్వీ కిరణ్ కుమార్ నిర్మాత. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మొదట వినాయక చవితి కానుకగా సెప్టెంబర్ 07న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆరోజు విజయ్ గోట్ విడుదల కానుడటంతో విడుదల తేదీని వాయిదా వేస్తూ.. కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను సెప్టెంబర్ 13న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. 'పురుషోత్తముడు', తిరగబడరాసామి వచ్చి రెండు నెలలు కూడా అవ్వట్లేదు అంతలోనే మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు రాజ్ తరుణ్. ఇక ఈ సినిమాతోనైనా రాజ్ హిట్ కొడతాడేమో చూడాలి. ఈ చిత్రంలో రాజ్ తరుణ్ టైలర్ పాత్రలో నటిస్తుండగా.. సీనియర్ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613